JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
# ప్రభాత జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి | మంగళవారం 02-12-2025
Medchal - Malkajgiri | Tuesday 02-12-2025
jayabherinews
సంపుటి : 02 | సంచిక : 186 | పేజీలు : 8 | వెల : 5
Vol. 02 | Issue 186 | Pages : 8 | ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com


## అండగా ఉంటామని హామీ.. తుఫాన్ బాధితుల కోసం..

■ శ్రీలంక అధ్యక్షుడికి ప్రధాని మోదీ ఫోన్



జయభేరి, న్యూఢిల్లీ:

దిత్వా తుఫాన్ శ్రీలంకలో విధ్వంసం సృష్టించింది. ఈ తుఫాన్ ధాటికి దాదాపు 300మందికి పైగా మరణించగా.. వందలాది మంది గల్లంతయ్యారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలు ప్రభావితమవడంతో శ్రీలంక ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. సుమారు లక్షన్నర మందిని తాత్కాలిక పునరావాస శిబిరాలకు తరలించారు. శ్రీలంకలో తుఫాను సృష్టించిన ప్రాణనష్టం, విస్తృత విధ్వంసంపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తుఫాను అనంతర పరిస్థితి, సహాయక చర్యలపై శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసానాయకేతో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా అన్ని విధాల అండగా మోదీ హామీ ఇచ్చారు. తుఫాను వల్ల జరిగిన ప్రాణనష్టం, నష్టంపై ప్రధాని మోదీ తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. . ఈ కష్ట సమయంలో భారత్ ఎప్పుడూ శ్రీలంకకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. విపత్తు జరిగిన వెంటనే సహాయక బృందాలను, సామగ్రిని పంపినందుకు అధ్యక్షుడు దిసానాయకే భారత్‌కు ధన్యవాదాలు తెలిపారు. భారత సహాయం చాలా వేగంగా, ప్రభావవంతంగా ఉందని శ్రీలంక ప్రజలు ప్రశంసించారని ఆయన తెలిపారు.

### సాగర్ బంధు కింద నిరంతరం అండగా..

ప్రస్తుతం జరుగుతున్న ఆపరేషన్ సాగర్ బంధు కింద బాధితులకు రక్షణ, సహాయం అందిస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. శ్రీలంకలో పునరావాస పనులు, ప్రజా సేవలు తిరిగి ప్రారంభం కావడానికి, జీవనోపాధిని పునరుద్ధరించడానికి అవసరమైన సహాయాన్ని భారత్ భవిష్యత్తులో కూడా అందిస్తూనే ఉంటుందని తెలిపారు. ఇద్దరు నాయకులు భవిష్యత్తులోనూ సన్నిహితంగా ఉంటూ సహకారాన్ని కొనసాగించాలని నిర్ణయించారు.



# పుట్టిన గడ్డ ఋణం తీర్చుకుంటా..

గత పదేండ్లుగా నిర్లక్ష్యానికి గురైన నారాయణపేట్ కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టడమే కాకుండా వచ్చే రెండేళ్లలో ఆ ప్రాజెక్టును పూర్తి చేయాలని సంకల్పించినట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రజా ప్రభుత్వం రెండో సంవత్సరం విజయోత్సవ సభలను మక్తల్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభ నుంచి ప్రారంభించారు.

జయభేరి, హైదరాబాద్ :

ముందుగా శ్రీ శ్రీ శ్రీ పడమటి ఆంజనేయస్వామి వారి ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత నియోజకవర్గంలోని మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో రూ. 118.82 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానికంగా అంబేద్కర్ నగర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. దశాబ్దాల కాలంగా పాలమూరు జిల్లా వెనుకబాటు అంశాలను ముఖ్యమంత్రి ప్రస్తావించారు. పాలమూరు జిల్లాలో పాడిపంటలు పండాలన్న లక్ష్యంతో దశాబ్ద కాలంగా పాతాళానికి తొక్కివేయబడిన జీవో 69 ను బయటకు తీయడమే కాకుండా నారాయణపేట్ - కొడంగల్ ఎత్తిపోతల పనులను మొదలు పెట్టబోతున్నట్టు తెలిపారు. సంక్షోభంలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని సంక్షేమం వైపు నడిపించడానికి నిరంతరం పనిచేశాం. ప్రజా ప్రభుత్వం రైతుల కోసం 1.04 లక్షల కోట్ల రూపాయలు వెచ్చించాం. ఉన్న కష్టాలను అధిగమిస్తూ, అప్పులు చెల్లించుకుంటూ వేల కోట్ల రూపాయలతో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశాం.." అని అన్నారు. మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన వివిధ అభివృద్ధి పనుల కోసం వివరాలు: రూ. 8 కోట్లతో మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతులు, వివిధ అభివృద్ధి పనులు. రూ. 25 కోట్లతో మక్తల్ మున్సిపాలిటీలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం. రూ.3.50 కోట్లతో మక్తల్ KGBV లో మౌలిక సదుపాయాల కల్పన, నూతన తరగతి గదుల నిర్మాణం. రూ. 82.32 కోట్లతో మక్తల్ నారాయణపేట్ రోడ్డు మొదటి దశలో 26 కి.మీ అభివృద్ధికి శంకుస్థాపన.

## స్థానిక సంస్థల ఎన్నికల్లోకి నోటా ఎంట్రీ

■ అభ్యర్థుల గుండెల్లో ఇక వణుకే!

జయభేరి, హైదరాబాద్ :

ప్రతి ఎన్నికల్లో పోటీ చేసే ఎవరో ఒక అభ్యర్థికి ఓటేయాల్సిందే.. ఇది కాలంగా వస్తున్న ఆచారం. అభ్యర్థులు నచ్చకపోయినా వేరే ఆప్షన్ ఉండేది కాదు. ఎన్నికల్లో తమకు నచ్చనీ అభ్యర్థులు ఎవరూ లేరని చెప్పే విధానం లేకపోయింది. ఈ తంతు కొన్నేళ్లుగా సాగింది. కానీ దేశంలో తొలిసారిగా 2013లో జరిగన మధ్యప్రదేశ్, రాజస్థాన్, మిజోరం, చత్తీస్ ఘడ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నికల కమిషన్ ఓటర్లకు ఓ ఆయుధాన్ని ఇచ్చింది. అభ్యర్థులు ఏవరూ నచ్చకపోతే ఓటర్లు ప్రయోగించేందుకు పాశుపతాస్త్రం ఇచ్చింది. అభ్యర్థుల తలరాతలు తలకిందులు చేసే వజ్రాయుధమే ..నోటా. ఇప్పటివరకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లోనే నోటా ఉండగా, ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో నోటాను ఎన్నికల కమిషన్ ప్రవేశ పెట్టింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో నోటాను కూడా కల్పిత అభ్యర్థిగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించింది. పంచాయతీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం.. ఎన్నికల్లో నోటాకు ప్రత్యేకంగా గుర్తును కేటాయిస్తోంది.



ప్రాధాన్యత సంతరించుకున్న నోటా.. ఇపుడు పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు గుబులు పుట్టిస్తోంది. తమకు నచ్చని అభ్యర్థుల నుదుట చెమటలు పట్టించే

...మిగతాది 2 లో



## భూతశుద్ధి పద్ధతిలో సమంత, రాజ్ ల పెళ్లి

- జయభేరి, చెన్నై, డిసెంబర్ 1:

డిసెంబర్ 1న కథానాయిక సమంత రూత్ ప్రభు, దర్శకుడు రాజ్ నిడిమోరు పెళ్లి చేసుకున్నారు. ఈ జంట కోయంబత్తూరులోని ఇషా యోగ ఆధ్యాత్మిక కేంద్రంలో వివాహ బంధంతో ఒక్కటి అయ్యారు. 'భూత శుద్ధి వివాహం' చేసుకున్నారు. ఇంతకు ముందు హిందీ బుల్లితెర జంట వరుణ్ జైన్ గియో మానిక్ జంట సైతం 'భూత శుద్ధి వివాహం' చేసుకుందితమిళనాడులోని కోయంబత్తూరు నగరంలో ఎటువంటి లాభాపేక్ష లేకుండా ఇషా ఫౌండేషన్ ను సద్గురు స్థాపించారు. మన భారత దేశంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రాలలో అదొకటి. ఎక్కువ శాతం మంది యోగ నేర్చుకునేందుకు, మానసిక ప్రశాంతతకు అక్కడికి వెళతారు. ఇషా యోగ ఆధ్యాత్మిక కేంద్రంలో లింగ భైరవి ఆలయం ఉంది. భైరవి మాతను సద్గురు ప్రాణ ప్రతిష్ఠ చేశారు. ఆ ఆలయం 'భూత శుద్ధి వివాహాల'కు ప్రసిద్ధి. ఈ రోజు సమంత వివాహం సైతం ఆ ఆలయంలో జరిగిందిమంత పెళ్లి తర్వాత 'భూత శుద్ధి వివాహం అంటే ఏమిటి?' అని ప్రజల్లో చర్చ మొదలైంది. ఇదొక పురాతన వివాహ ఆచారం. యోగ సంప్రదాయం నుంచి వచ్చింది. సద్గురు స్థాపించిన ఇషా ఫౌండేషన్ ఈ వివాహాలను నిర్వహిస్తోంది. నింగి, నేల, నీరు, నిప్పు, వాయువు... పంచభూతాలు తెలుసు కదా! పంచ భూతాల శుద్ధీకరణ ద్వారా ఇద్దరు వ్యక్తులు వివాహ బంధంతో ఒక్కటి కావడమే 'భూత శుద్ధి వివాహం'. ఈ క్రతువులో వధూవరుల దేహాల్లోని పంచ భూతాలను శుద్ధి చేస్తారు. స్త్రీ పురుషుల మధ్య మానసికంగా, భౌతికంగా లోతైన బంధాన్ని ఏర్పరచడమే దీని లక్ష్యం. తైన బంధం: ఇద్దరు వ్యక్తుల మధ్య లోతైన మరియు భౌతిక బంధాన్ని సాధించడం దీని ముఖ్య ఉద్దేశం. ఉచ్ఛ్వాస, నిశ్వాసలకు అతీతంగా... ప్రాణ మరణ భయాలకు, ఆందోళనలకు దూరంగా... భావోద్వేగ ఆలోచనలకు తావు లేకుండా... లింగ భైరవి అనుగ్రహంతో నిర్వహించే వివాహ క్రతువు 'భూత శుద్ధి వివాహం'. కోయంబత్తూరులోని ఇషా ఫౌండేషన్ లేదా ఎంపిక చేసిన కొన్ని ప్రదేశాల్లో ఈ వివాహ క్రతువు నిర్వహిస్తారు. సమంత వంటి సెలబ్రిటీలతో పాటు పలువురు సామాన్యులు సైతం ఈ పద్ధతిలో వివాహాలు చేసుకుంటున్నారు.

## ముంచుకొస్తున్న దిత్వా..

■ నైరుతి బంగాళాఖాతం 'దిత్వా' తుపాను

■ ప్రస్తుతానికి ఇది కారైకాల్ కి 100 కి.మీ.,పుదుచ్చేరికి 110 కి.మీ, చెన్నైకి 180కి.మీ దూరంలో కేంద్రీకృతం

■ గడిచిన 6 గంటల్లో 12కి.మీ వేగంతో కదిలిన తుపాన్

జయభేరి, విశాఖపట్టణం, డిసెంబర్ 1:

నైరుతి బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న ఉత్తర తమిళ నాడుపుదుచ్చేరి తీరప్రాంతాల్లో దిత్వా తుఫాను 12 కి.మీ వేగంతో ఉత్తరం వైపుకు కదిలి నేటి ఉదయం అదే ప్రాంతంపై, $11.4^0$ ఉత్తర అక్షాంశం, $80.6^0$ తూర్పు రేఖాంశం దగ్గర ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. కడలూరు (భారతదేశం)కి తూర్పుఆగ్నేయంగా 100 కి.మీ., కరైకల్ కి తూర్పుఈశాన్యంగా 100 కి.మీ., పుదుచ్చేరికి ఆగ్నేయంగా 110 కి.మీ., వేదరన్నియంకి ఈశాన్యంగా 140 కి.మీ., చెన్నైకి దక్షిణఆగ్నేయంగా 180 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉంది.ఉత్తర

...మిగతాది 2 లో






## నెంబర్ వన్ గా జియో

జయభేరి, ముంబై, డిసెంబర్ 1:

దేశీయ టెలికాం దిగ్గజం రిలయన్స్ జియో దూసుకుపోయింది. లక్షలాది మంది కొత్త కస్టమర్లను చేర్చుకుంది. అక్టోబర్ నెలలో జియోకు కొత్తగా 19.97 లక్షల మంది చేరినట్లు ట్రాయ్ వెల్లడించింది. దీంతో కంపెనీ మొబైల్ కస్టమర్లు 48.47 కోట్లకు చేరుకున్నారు. అలాగే ఎయిర్‌టెల్ వైర్‌లెస్ యూజర్లు 12.52 లక్షల మంది చేరడంతో మొత్తం సంఖ్య 39.36 కోట్లకు చేరుకున్నారు.ట్రాయ్ వివరాల ప్రకారం.. అంతకు ముందు నెలలో 39.24 లక్షల మంది ఉన్నారు. ఇక ప్రభుత్వరంగ టెలికాం సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు 9.25 కోట్లకు చేరారు. కానీ, వొడాఫోన్ ఐడియాకు మరోసారి భారీ షాక్ తగిలింది. గత నెలలోనూ కంపెనీ నెట్‌వర్క్ నుంచి 20.83 లక్షల మంది వెళ్లిపోయారు. దీంతో కంపెనీ మొబైల్ యూజర్లు 20 కోట్లకు పడిపోయినట్టు ట్రాయ్ తన నెలవారి సమీక్షలో వెల్లడించింది. మొత్తంమీద దేశీయంగా 123 కోట్ల మంది టెలిఫోన్ సబ్‌స్క్రైబర్లు ఉన్నట్టు ట్రాయ్ తెలిపింది.మొత్తం బ్రాడ్‌బ్యాండ్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య సెప్టెంబర్ చివరి నాటికి 995.63 మిలియన్ల నుండి అక్టోబర్ చివరి నాటికి 999.81 మిలియన్లకు పెరిగింది. నెలవారీ వృద్ధి రేటు 0.42 శాతం. ఆర్జియో 50.84 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉండగా, భారతీ ఎయిర్‌టెల్ 31.26 శాతం,విఐ 12.72 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉన్నాయి.2025 సెప్టెంబర్ చివరి నాటికి 46.61 మిలియన్లుగా ఉన్న వైర్‌లైన్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 2025 అక్టోబర్ చివరి నాటికి 46.75 మిలియన్లకు పెరిగింది. వైర్‌లైన్ సబ్‌స్క్రైబర్

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## స్థానిక సంస్థల ఎన్నికల్లోకి నోటా ఎంట్రీ

సామాన్యుడి ఆయుధంగా 'నోటా' మారుతోంది. అనేక ఎన్నికల్లో ఉనికినీ చాటిన నోటా.. ఇప్పుడు అభ్యర్థులను మరింత కలవర పెడుతోంది. పలు ఎన్నికల్లో నోటా ఎందరో అభ్యర్థుల తలరాతలను తలకిందులు చేసింది. గతంతో పోల్చితే 'నోటా' పై ప్రజలకు అవగాహన బాగా పెరిగింది. సోషల్ మీడియా ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా అభ్యర్థులకు కేటాయించిన గుర్తులను ప్రస్తుతం నిరక్షరాస్యులు కూడా గుర్తు పడుతున్నారు.
ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికల్లో బ్యాలెట్ కింది వరసలో కనిపించే నోటాకు కూడా ఓట్లు పడే అవకాశం ఉంది. పలు ఎన్నికల్లో నాలుగు, ఐదు స్థానాల్లో నోటాకు ఓట్లు నమోదయ్యాయి. దీంతో పంచాయితీ ఎన్నికల్లో నోటా కీలకంగా మారింది. పంచాయతీ ఎన్నికల్లో కొద్దిపాటి ఓట్లు మాత్రమే ఉంటాయి. అభ్యర్థులకు ప్రతి ఓటు కీలకంగా మారుతుంది. అనేకసార్లు పోటా పోటీ ఓట్లు రావడం, టై అయిన సందర్భాలు కూడా ఎన్నో ఉన్నాయి. అందుకే అభ్యర్థులు సామ, దాన దండో పాయాలతో ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రత్యర్థుల ఎత్తులకు పైఎత్తులు వేసేందుకు అభ్యర్థులు వ్యూహరచన చేస్తున్నారు. రాజకీయ, ధన బలం కలిగిన అభ్యర్థులను కూడా ఎదుర్కొనేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. కానీ ఈ నోటా రూపంలో ఉన్న కల్పిత అభ్యర్థి మాత్రం పంచాయతీ బరిలో నిలిచే అభ్యర్థులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ప్రధానంగా పంచాయతీ ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఉండే నిరక్షరాస్యులు వేసే చాలా వరకు ఓట్లు చెల్లని (మురిగి)విగా నమోదవుతున్నాయి. చెల్లని ఓట్లు అభ్యర్థుల గెలుపోవటములను ప్రభావితం చేస్తున్నాయి.
ఈ నేపథ్యంలో చెల్లని ఓట్లతో పాటు నోటా ఓట్లు ఎక్కడ తమ కొంప ముంచుతాయోనని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. దీంతో ఇప్పుడు నోటా పేరు చెబితేనే అభ్యర్థులు వణికి పోతున్నారు. ఈసీ విడుదల చేసిన గుర్తుల్లో అభ్యర్థులకు కేటాయిస్తారు. ఆ గుర్తులు గ్రామీణ ఓటర్లు ఈజీగా గుర్తుపట్టే సింబల్ రావాలని అభ్యర్థులు కోరుకుంటున్నారు. కానీ కొన్ని గందరగోళమైన గుర్తులు వస్తే మాత్రం ఓట్లు తగ్గడంతో పాటు చెల్లని ఓట్లు, నోటాకు పడే ఓట్లు తమ గెలుపుకు ఆటంకంగా మారనుందని ఆందోళన చెందుతున్నారు. దీంతో నోటాకు లభించే ఓట్లతో అభ్యర్థుల తలరాతలు తలకిందులు అయ్యే అవకాశం ఉంది. దీంతో పంచాయతీ ఎన్నికల్లో నోటా గెలుపోటములపై ప్రభావం చూపనుంది. నోటా'తో మామూలుగా ఉండదు మరి.

## నెంబర్ వన్ గా జియో

బేస్‌లో నికర పెరుగుదల 0.14 మిలియన్లు, నెలవారీ వృద్ధి రేటు 0.30 శాతం. అక్టోబర్ 2025లో వైర్‌లైన్ మార్కెట్‌లో రిలయన్స్ జియో 30.75 శాతం, భారతీ ఎయిర్‌టెల్ 22.86 శాతం, వొడాఫోన్ ఐడియా 1.74 శాతం వాటాను కలిగి ఉన్నాయి. మూడు పిఎస్యూ యాక్సెస్ సర్వీస్ ప్రొవైడర్లు అయిన బీఎస్ఎన్ఎల్ , ఎంటీఎన్ఎల్, APSFL వైర్‌లైన్ మార్కెట్ వాటాలో 20.22% శాతం వాటాను కలిగి ఉన్నాయి.2025 సెప్టెంబర్ 1,182.32 నాటికి వైర్‌లెస్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 1182.32 మిలియన్ల నుండి 2025 అక్టోబర్ చివరి నాటికి 1184.62 మిలియన్లకు పెరిగింది. తద్వారా నెలవారీ వృద్ధి రేటు 0.19 శాతంగా నమోదైంది. 2025 అక్టోబర్‌లో వైర్‌లైన్ మార్కెట్‌లో రిలయన్స్ జియో 41.36 శాతం, భారతీ ఎయిర్‌టెల్ 33.59 శాతం, వొడాఫోన్ ఐడియా 17.13 శాతం వాటాను కలిగి ఉన్నాయి. రెండు పిఎస్యూ యాక్సెస్ సర్వీస్ ప్రొవైడర్లు అయిన బీఎస్ఎన్ఎల్,ఎంటీఎన్ఎల్ మార్కెట్ వాటా కేవలం 7.92 శాతం మాత్రమే.

## ముంచుకొస్తున్న దిత్వా..

తమిళనాడుపుదుచ్చేరి తీరాల నుంచి దిత్వా తుఫాను కేంద్రం దాదాపు కనీసం 70 కి.మీ దూరంలోఉంది. ఇది రాబోయే 18 గంటల్లో ఉత్తర తమిళనాడుపుదుచ్చేరి తీరాలకు సమాంతరంగా ఉత్తరం వైపు కదిలే అవకాశం ఉంది. ఉత్తరం వైపు కదులుతూ తమిళనాడుపుదుచ్చేరి తీరప్రాంతం మధ్యాహ్నానికి కనీసం 60 కి.మీ, సాయంత్రానికి 30 కి.మీ దూరంలో నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉంటుంది.కొన్ని చోట్ల తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశముంది. ఒకటి లేదా రెండు చోట్ల ఉరుములతో కూడిన మెరుపులు సంభవించే అవకాశముంది. ఈదురు గాలులు గంటకు 35 45 కి.మీ. వేగంతో, గరిష్టంగా 55 కి.మీ. వేగంతో వీచే అవకాశముంది.
నైరుతి బంగాళాఖాతం 'దిత్వా' తుపాను
ప్రస్తుతానికి ఇది కారైకాల్ కి 100 కి,మీ.,పుదుచ్చేరికి 110 కి.మీ, చెన్నైకి 180కి.మీ దూరంలో కేంద్రీకృతం
గడిచిన 6 గంటల్లో 12కి.మీ వేగంతో కదిలిన తుపాన్
ఇది 24 గంటలు ఉత్తర తమిళనాడు పుదుచ్చేరి తీరాలకు సమాంతరంగా కదిలే అవకాశంఅనేక చోట్ల తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. ఒకటి లేదా రెండు చోట్ల భారీ వర్షాలు మరియు ఉరుములతో కూడిన మెరుపులు సంభవించే అవకాశముంది. ఈదురు గాలులు గంటకు 3545 కి.మీ. వేగంతో, గరిష్టంగా 55 కి.మీ. వేగంతో వీచే అవకాశముంది.ఎల్లుండి (డిసెంబర్ 2): కొన్ని చోట్ల తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశముంది. ఒకటి లేదా రెండు చోట్ల ఉరుములతో కూడిన మెరుపులు సంభవించే అవకాశముంది.చాలా చోట్ల తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశముంది. కొన్ని చోట్ల భారీ నుండి అతి భారీ వర్షాలు మరియు ఒకటి లేదా రెండు చోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఒకటి లేదా రెండు చోట్ల ఉరుములతో కూడిన మెరుపులు సంభవించే అవకాశముంది. ఈదురు గాలులు గంటకు 5060 కి.మీ. వేగంతో, గరిష్టంగా 70 కి.మీ. వేగంతో వీచే అవకాశముంది.
అనేక చోట్ల తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. ఒకటి లేదా రెండు చోట్ల భారీ వర్షాలు మరియు ఉరుములతో కూడిన మెరుపులు సంభవించే అవకాశముంది. ఈదురు గాలులు గంటకు 3545 కి.మీ. వేగంతో, గరిష్టంగా 55 కి.మీ. వేగంతో వీచే అవకాశముంది.
కొన్ని చోట్ల తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశముంది. ఒకటి లేదా రెండు చోట్ల ఉరుములతో కూడిన మెరుపులు సంభవించే అవకాశముంది.చాలా చోట్ల తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశముంది. ఒకటి లేదా రెండు చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు మరియు ఉరుములతో కూడిన మెరుపులు సంభవించే అవకాశముంది. ఈదురు గాలులు గంటకు 5060 కి.మీ. వేగంతో, గరిష్టంగా 70 కి.మీ. వేగంతో వీచే అవకాశముంది.అనేక చోట్ల తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. ఒకటి లేదా రెండు చోట్ల భారీ వర్షాలు మరియు ఉరుములతో కూడిన మెరుపులు సంభవించే అవకాశముంది. ఈదురు గాలులు గంటకు 3545 కి.మీ. వేగంతో, గరిష్టంగా 55 కి.మీ. వేగంతో వీచే అవకాశముంది. కొన్ని చోట్ల తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశముంది. ఒకటి లేదా రెండు చోట్ల ఉరుములతో కూడిన మెరుపులు సంభవించే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం సంచాలకులు తెలిపారు.

## 11 వేల ఓట్లు.. కోటి రూపాయలే...

**జయభేరి, ముంబై, డిసెంబర్ 1:**

మహారాష్ట్రలో మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికలకు కొన్ని గంటలు మాత్రమే మిగిలి ఉండగా, చంద్వాడ్‌లో ఒక ఆడియో క్లిప్ సంచలనం సృష్టించింది. 'మేము ఈవీఎం మెషీన్ ఆపరేటర్‌తో మాట్లాడాం. మీరు రూ.కోటి ఇస్తే, మీకు 11,250 ఓట్లు వేయిస్తాం' అని పేర్కొంటున్న ఆడియో క్లిప్ ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ విషయంలో ఒక స్వతంత్ర అభ్యర్థి పోలీసులకు పిర్యాదు చేయడంతో చంద్వాడ్‌లో రాజకీయ వాతావరణం వేడెకింది.చంద్వాడ్ నగర్ పరిషత్ మేయర్ పదవికి పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి రాకేశ్ అహిరే ఈ క్లిప్‌ను బయటపెట్టారు. అహిరే ఆరోపణల ప్రకారం, శక్తి విలాస్ ధోమ్సే అనే వ్యక్తి అతనిని మొబైల్‌లో సంప్రదించాడు. డబ్బు ఇస్తే ఈవీఎంలను తారుమారు చేయడం ద్వారా ఓట్లు వేయిస్తామని ధోమ్సే అతడిని ప్రలోభపెట్టాడు. వైరల్‌గా మారిన ఈ సంభాషణలో, ధోమ్సే కొన్ని షాకింగ్ వాదనలు చేశారు. ఎన్నికల్లో బీజేపీ మేయర్ అభ్యర్థి వైభవ్ బాగుల్‌కు 13, 642 ఓట్లు వస్తాయని చెప్పారు. దీనిపై అహిరే సందేహాలు లేవనెత్తగా, 'మేము ఈవీఎం మెషీన్ ఆపరేటర్‌తో మాట్లాడాం, కాబట్టి ఈ లెకింపులో ఓట్లు కచ్చితంగా వస్తాయి' అని అతడు సమాధానమిచ్చాడు. ఈ క్లిప్‌పై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రైవేట్ రంగంలో న్యూక్లియర్ ఎనర్జీ..

**న్యూక్లియర్ ఎనర్జీ.. వినియోగించే తీరుపై దీని పవర్ ఆధారపడి ఉంటుంది. విధ్వంసానికి వాడితే ప్రపంచం నాశనం అవుతుంది. సద్వినియోగం చేసుకుంటే అనేక దేశాలు అభివృద్ధి చెందుతాయి. యురేనియంతో ఉత్పత్తి చేసే పవర్‌తో విద్యుత్ ధరలు చాలా వరకు తగ్గుతాయి. ఈ క్రమంలో ప్రధాని మోదీ ఇటీవల ప్రైవేటు సంస్థలుకు న్యూక్లియర్ విద్యుత్ ఉత్పత్తిలో భాగస్వామ్యం అందించే నిర్ణయం తీసుకున్నారు.**



ప్రస్తుతం 8-10 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న భారత్ రాబోయే కాలంలో 100 గిగావాట్ల ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇది విద్యుత్ బిల్లులు 5,000 నుంచి 500 రూపాయల వరకు తగ్గే అవకాశాన్ని కలిగిస్తుంది.ప్రపంచంలో న్యూక్లియర్ విద్యుత్ ఉత్పత్తిలో చైనా మొదటి, అమెరికా రెండో స్థానంలో ఉండగా, భారత్ మూడో స్థానంలో నిలిచింది. యురేనియం సమృద్ధితో, భారత్ ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో ఈ శక్తిని మరింత విశాలపరిచే అవకాశాలు ఉన్నాయి. అమెరికా, కెనడా వంటి దేశాల సంస్థలు భారత్‌లో పెట్టుబడులు పెడితే స్థాయి మరింత పెరుగుతుందని భావిస్తున్నారు.ప్రైవేటీకరణతో న్యూక్లియర్ ఉత్పత్తి పెరిగితే విద్యుత్ తీవ్రంగా సరఫరా అవ్వడం వల్ల పాకిస్తాన్ కు భయాందోళనలు ఏర్పడతాయని నిపుణులు భావిస్తున్నారు. అణు విద్యుత్తుకు అవసరమైన యురేనియం ను తవ్వడానికి, దిగుమతి చేసుకోవడానికి, ప్రాసెస్ చేయడానికి ప్రైవేట్ సంస్థలను అనుమతించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది.
2047 నాటికి అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 12 రెట్లు పెంచాలని యోచిస్తోంది. అలా జరిగితే భారతదేశ మొత్తం విద్యుత్ అవసరాలలో 5% అణు విద్యుత్తు ద్వారా తీరుతుంది. అణు విద్యుత్ ప్లాంట్లకు అవసరమైన నియంత్రణ వ్యవస్థ పరికరాలను సరఫరా చేయడానికి ప్రైవేట్ సంస్థలకు అవకాశం కల్పిస్తారట. ప్రభుత్వ డేటా ప్రకారం.. భారతదేశంలో 76, 000 టన్నుల యురేనియం ఉందని అంచనా. ఇది 30 సంవత్సరాల పాటు 10,000 మెగావాట్ల అణు విద్యుత్తుకు ఇంధనంగా సరిపోతుంది. ఈ నేపథ్యంలో భారతదేశం తన ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని పెంచుకోవాల్సి ఉంటుంది. ఇంధన విషయంలో దేశం ఎంతో ప్రగతి సాధించాలి. సోలార్, గ్రీన్ హైడ్రోజన్ వైపు నడవాల్సి ఉంది. అణు ఇంధనంపై కూడా దృష్టి సారించి వేగంగా అడుగులు వేయాలి. అణు విద్యుత్తులో ప్రైవేట్ పెట్టుబడులను ఆహ్వానిస్తాం. పెట్రోల్, డీజిల్ దిగుమతుల కోసం లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాం. కొత్త ఇంధనాల సహాయంతో దిగుమతులను తగ్గించుకోవచ్చు. ఆ దిగుమతులు తగ్గితే స్వయం సమృద్ధి సాధ్యమవుతుంది. నేడు ప్రపంచమంతా ఖనిజాల గురించే ఆలోచిస్తోంది' అని తాజాగా ప్రధాని వ్యాఖ్యానించారు. బడ్జెట్‌లో ఎక్కువ భాగం ఇప్పటికీ పెట్రోల్, డీజిల్, గ్యాస్ దిగుమతి చేసుకోవడానికే పోతున్నాయని ప్రధాని మోదీ అన్నారు. సౌర, హైడ్రోజన్, జల, అణుశక్తిలో ప్రధాన విస్తరణలతో పాటు సముద్ర వనరులను ఉపయోగించుకునేందుకు నేషనల్ డీప్ వాటర్ ఎక్స్‌ప్లోరేషన్ మిషన్‌నూ ప్రారంభించనట్లు ఆయన ప్రకటించారు.
భారత్‌లో అణు విద్యుత్, ఇతర న్యూక్లియర్ పరిశోధనలు పూర్తిగా ప్రభుత్వరంగంలోనే కొనసాగుతున్నాయి. 'అటామిక్ ఎనర్జీ యాక్ట్ 1962' ద్వారా ఈ రంగంలో ప్రైవేటు సంస్థల భాగస్వామ్యాన్ని పూర్తిగా నిషేధించారు. ఈ చట్టం స్థానంలో మోదీ సర్కారు కొత్త చట్టం తీసుకొచ్చి ప్రైవేటు రంగానికి అవకాశం కల్పించాలని నిర్ణయించింది.
అందుకోసం డిసెంబర్ 1 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో 'ది అటామిక్ ఎనర్జీ బిల్2025'ను ప్రవేశపెట్టబోతోంది. అణు విద్యుత్ విభాగంలో ప్రైవేటు రంగానికి అవకాశం కల్పించేలా 202526 వార్షిక బడ్జెట్‌లోనే నిర్ణయం తీసుకున్నట్లు గత ఆగస్టులో అణు ఇంధన విభాగం వెల్లడించింది. 'సివిల్ లయబిలిటీ ఫర్ న్యూక్లియర్ డ్యామేజ్ యాక్ట్2010' (సీఎల్ఎన్‌డీ)కి కూడా సవరణలు చేయనున్నారు. ప్రస్తుతం మనదేశంలో ప్రస్తుతం అణువిద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 8,880 మెగావాట్లు ఉంది. దీనిని 2031, 32 నాటికి 22,480 మెగావాట్లకు పెంచాలని నిర్ణయించారు. 2070 నాటికి పూర్తిగా కాలుష్యరహిత మార్గాల ద్వారానే (నెట్ జీరో) విద్యుత్ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇంతకుముందు న్యూక్లియర్ భూగర్భ సాంకేతికతపై భారత్ పెరిగిన అసలు శక్తిని చూసి చైనా కూడా ఈ వ్యూహంతో ఇబ్బంది పడుతుందని అంచనా. ఈ కొత్త ప్రణాళిక భారత్‌కు భద్రత, ఆర్థిక వృద్ధికి విప్లవాత్మక మార్గదర్శకంగా నిలుస్తుంది.

# ఎవరికి ఎర్త్.. ఎవరికి బెర్త్...



■ **కేబినెట్ లో మార్పులు**

**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 1 :**

తెలంగాణలో కాంగ్రెస్ పగ్గాలు చేపట్టి రెండేళ్లు కావస్తోంది. కానీ పూర్తి స్థాయి క్యాబినెట్ మాత్రం కొలువు తీరలేదు. అయితే, మంత్రివర్గ పూర్తి స్థాయి విస్తరణ దిశగా కాంగ్రెస్ సర్కార్ అడుగులు వేస్తోంది. డిసెంబర్ తొలి వారంలోనే మరో రెండు మంత్రి పదవులను భర్తీ చేయడంతో పాటు, ప్రస్తుత మంత్రుల్లో కొందరికి ఉద్వాసన పలికి, మరికొందరికి అమాత్యుల పట్టం కట్టవచ్చని హస్తం ముఖ్య నేతలు చెబుతున్నారు. అయితే, అమాత్యులుగా ఎవరు 'ఇన్', ఎవరు 'ఔట్' అన్న ఉత్కంఠ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో నెలకొంది. మంత్రుల శాఖల్లోనూ మార్పు ఉంటుందన్న చర్చ కాంగ్రెస్ వర్గాల్లో విస్తృతంగా సాగుతోంది.జూబ్లీ హిల్స్ ఉపఎన్నిక సందర్భంలో కాంగ్రెస్ హైకమాండ్ మైనార్టీ కోటాలో మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి కట్టబెట్టింది. గత కొన్నాళ్లుగా మైనార్టీ వర్గానికి మంత్రి పదవి దక్కలేదన్న చర్చకు అజారుద్దీన్ ద్వారా ఫుల్ స్టాప్ పెట్టింది. దీంతో ప్రస్తుతం తెలంగాణ మంత్రుల సంఖ్య 16కు చేరింది. చట్ట ప్రకారం 18 మంది మంత్రులుగా పదవీ స్వీకారం చేయాల్సి ఉంది. మరో రెండు బెర్తులు ఖాళీగా ఉన్నాయి. మిగిలి ఉన్న ఈ రెండు స్థానాలను భర్తీ చేయడం ద్వారా అన్ని వర్గాలను, ప్రాంతాలను సంతృప్తి పరచాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. సామాజిక న్యాయ సూత్రాన్ని అనుసరించి ఈ రెండు బెర్తులను ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ లేదా బీసీ వర్గాలలోని కీలకమైన ఉపవర్గాలకు కేటాయించే అవకాశం ఉందని కాంగ్రెస్ ముఖ్య నేతలు చెబుతున్నారు. అయితే, ఈ బెర్తులు దక్కించుకోవడానికి సీనియర్ నేతలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.పీసీసీ చీఫ్ బి. మహేష్ కుమార్ గౌడ్, ఆది శ్రీనివాస్, విజయశాంతి వంటి కీలక నేతల పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. వీరిలో ఒక మహిళకు అవకాశం ఇవ్వాలనే అంశాన్ని కూడా అధిష్టానం పరిశీలిస్తోందని గాంధీ భవన్ వర్గాలు చెబుతున్నాయి. ఈ విస్తరణ కేవలం రాజకీయంగానే కాకుండా, రాష్ట్ర పరిపాలనను మరింత చురుకుగా మార్చడానికి అనుభవం ఉన్నవారిని ఎంచుకోవడంపై కూడా దృష్టి సారించినట్లు తెలుస్తోంది.మంత్రివర్గంలో ఖాళీగా ఉన్న రెండు స్థానాల భర్తీయే కాకుండా, కొందరు మంత్రుల శాఖలను మార్చే అవకాశం ఉందన్న చర్చ ప్రస్తుతం హాట్ హాట్‌గా సాగుతోంది. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రుల పని తీరుపై సీఎం రేవంత్ రెడ్డితో పాటు హైకమాండ్ సమీక్ష చేసినట్లు సమాచారం. ఆశించిన స్థాయిలో పని తీరు కనపర్చని మంత్రులకు ఉద్వాసన పలుకుతారన్న చర్చ సాగుతోంది.
మరో మూడేళ్ల పాటు పాలనను పరుగులెత్తించాలన్న ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని, అందుకు అనుగుణంగా మంత్రులుగా సమర్థులైన వారికి అవకాశం ఇవ్వాలన్న యోచనలో ఉన్నట్లు చెబుతున్నారుశాఖల మార్పులు కూడా ఉంటాయన్నది హస్తం నేతల మాట. ఇప్పటికే విద్య, మున్సిపల్, హోం వంటి ముఖ్యమైన శాఖలు సీఎం చెంతనే ఉన్నాయి. ప్రస్తుత మంత్రివర్గంలో ఉన్న వారి శాఖలను మార్చే అవకాశం లేకపోలేదన్న చర్చ నడుస్తోంది. మంత్రి శ్రీధర్ బాబుకు హోం మంత్రిగా అవకాశం ఇవ్వవచ్చన్న ప్రచారం కాంగ్రెస్ వర్గాల్లో సాగుతోంది.



### ఎవరిపై వేటు? ఎవరికి అవకాశం?

అయితే, ప్రస్తుతం ఎవరికి అవకాశం ఇస్తారు, ఎవరికి క్యాబినెట్ నుంచి ఉద్వాసన చెబుతారన్న దానిపై పూర్తి స్పష్టత లేకున్నా, పార్టీలో మాత్రం కొందరి పేర్లు చక్కర్లు కొడుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కొండా సురేఖను తప్పించి, ఆమె స్థానంలో బీసీ మహిళ కోటాలో విజయశాంతికి అవకాశం కల్పిస్తారన్న ప్రచారం సాగుతోంది. ప్రస్తుత పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌ను మంత్రివర్గంలోకి తీసుకుంటారని తెలుస్తోంది. తద్వారా తన సన్నిహితుడికి అవకాశం కల్పించడమే కాకుండా, బీసీలకు ప్రాముఖ్యత ఇచ్చినట్లుంటుందన్న చర్చ సాగుతోంది. ఇక సీఎంతో నేరుగా తలపడిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఉద్వాసన తప్పదన్న చర్చ కాంగ్రెస్ పార్టీలో సాగుతోంది. ఆయన స్థానంలో మరో బలమైన సామాజిక వర్గం నుంచి అవకాశం ఇస్తారని చెబుతున్నారు. మల్ రెడ్డి రంగారెడ్డికి అవకాశం ఉందన్న ప్రచారం ఉంది.ఇక కోమటి రెడ్డి వెంకటరెడ్డిని తొలగించి ఆయన స్థానంలో కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డికి అవకాశం ఇవ్వవచ్చన్న చర్చ నడుస్తోంది. గత కొంత కాలంగా రాజగోపాల్ రెడ్డి పార్టీపై అసంతృప్తి వెళ్లగక్కుతున్న విషయం తెలిసిందే. తనకు మంత్రి పదవి ఇస్తామని పార్టీ పెద్దలు హామీ ఇచ్చారని, మాట నిలబెట్టుకోలేదని విమర్శలు చేస్తున్నారు. ఈ టైంలో 'కుటుంబానికి ఒకే పదవి' అన్న పార్టీ లైన్ ప్రకారం కోమటి రెడ్డి వెంకటరెడ్డిని తొలగించి, ఆయన సోదరుడు రాజ్ గోపాల్ రెడ్డికి అవకాశం దక్కవచ్చని తెలుస్తోంది. తద్వారా ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామన్న పేరు వస్తుందన్న ఆలోచనలో హై కమాండ్ ఉన్నట్లు సమాచారం.మంత్రి విస్తరణ లేదా పునర్వ్యవస్థీకరణ ఈ డిసెంబర్ మొదటి వారం లేదా జనవరిలో పూర్తి స్థాయి కేబినెట్ కొలువుదీరే అవకాశం ఉంది. ఈ నిర్ణయాలు కాంగ్రెస్ ప్రభుత్వం భవిష్యత్తు రాజకీయ వ్యూహానికి, పరిపాలనా సామర్థ్యానికి ప్రతీకగా నిలవనున్నట్లు హస్తం నేతలు చెబుతున్నారు.

# డివిజన్లో దశలవారీగా అభివృద్ధి

- 1 కోటి 29 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి & కార్పొరేటర్ బన్నాల
- ఒక యజ్ఞం లాగా చేపడుతున్న చిల్కానగర్ డివిజన్ అభివృద్ధి : కార్పొరేటర్ బన్నాల
- అభివృద్ధిలో నంబర్ 1 చిల్కానగర్ డివిజన్ : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**జయభేరి, ఉప్పల్ :**

చిల్కానగర్ డివిజన్ లో 1 కోటి 29 లక్షల రూపాయల వ్యయంతో పలు కాలనీలో బస్తీల్లో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి. చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలో బస్తీల్లో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మరియు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి పలు



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. బాలాజీ ఎంక్లేవ్, నార్త్ కళ్యాణపురిలో నీ ఉద్యానవనాలలో వాకింగ్ ట్రాక్, వాచ్మెన్ రూమ్, చైన్ లింక్ ఫెన్సింగ్, సీసీ కెమెరాలు, గజబు, బెంచీలు, గ్రీనరీ తో కూడిన చెట్ల మొక్కలు గార్డెనింగ్ మొదలగు వాటికి శంకుస్థాపన. బీరప్ప గడ్డ ప్రాంతంలో పలు వీధుల్లో లైబ్రరీ ఎదురుగా గల్లీలో, తులసి డాక్టర్ గల్లీలు సిసి రోడ్ల కు శంకుస్థాపన. బీరప్ప గడ్డ బస్తీ దావఖాన గల్లీలో, బుచ్చిరెడ్డి ఇంటి ఎదురుగా గల్లి లో నూతన డ్రైనేజీ పైప్లైన్ ఏర్పాటుకు శంకుస్థాపన. సాయిరాం నగర్ కాలనీలో బాక్స్ డ్రీమ్ మరమ్మతుకు శంకుస్థాపన. చిల్కానగర్ బొడ్రాయి వెనకాల గల్లీలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. చిల్కానగర్ డివిజన్లో దశలవారీగా అభివృద్ధి పనులను చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని చిల్కానగర్ డివిజన్ ప్రజలకు ఎమ్మెల్యే ఎలక్షన్ లో ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా తీర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని కొనియాడారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ.. చిల్కానగర్ డివిజన్లో అభివృద్ధి పనులు ఒక యజ్ఞం లాగా చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని, చిల్కానగర్ డివిజన్ కి అత్యధికంగా అభివృద్ధి పనులకు నిధులు సేకరించామని ఇప్పటికీ 105 కోట్ల రూపాయలు దాటాయని చిల్కానగర్ డివిజన్ ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తామని పెద్ద ఎత్తున నిధులు సేకరించే విషయంలో సహకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో DE వెన్నెల గౌడ్ AE రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కాలనీల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు మహిళా నాయకురాలు, బస్తీ వాసులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సభ పోస్టర్ ఆవిష్కరణ

**జయభేరి, యాదగిరిగుట్ట :**



ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సభ పోస్టర్ ను ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ఆవిష్కరించారు. సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో దివ్యాంగులతో కలిసి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దివ్యాంగుల సంఘం నేతలు మాట్లాడుతూ.. ఆలేరులో ఈనెల 7వ తేదీన జరగనున్న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సభకు జరుగుతుందని, దివ్యాంగులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకు తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్సీ తిన్మార్ మల్లన్న,తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సంస్థ ఛైర్మన్ ముత్తినేని వీరయ్యతో పాటు పలువురు ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొణిదల నరేష్,రాష్ట్ర నాయకులు ధరణికోట నరసింహ,S. K.షబ్బీర్, వివిధ సంఘం నేతలు కారింగుల యాదగిరి,సింగారం రమేష్,జాగిలాపురం ఐలయ్య, బొంత ఎల్లయ్య,ఉప్పల రమేష్,సిద్ధారెడ్డి,ధీరావత్ నరేష్,బానోతు హరి ,సుదగాని రాజు,తోటకూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# అభ్యర్థులకు సూచనలు

- ఎస్సై సిహెచ్ తిరుపతి

**జయభేరి, సైదాపూర్ :**

సైదాపూర్ ఎమ్మార్వో ఆఫీస్ నామినేషన్ ప్రక్రియ కార్యక్రమం నిర్వహించినందున ఈ యొక్క నిబంధనలు సైదాపూర్ ఎస్సై సిహెచ్ తిరుపతి నిబంధన ప్రకారం చట్టానికిఅనుకూలంగానడుచుకోవాలని ఎస్సై సిహెచ్ తిరుపతి సూచించారు. నామినేషన్ సెంటర్లో నామినేషన్ చేయు అభ్యర్థులకుసూచనలు. గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి మోడల్ కోడ్ అఫ్ కండక్టఎంసీసీ ప్రకారం. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సైదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోగల నామినేషన్ సెంటర్లో నామినేషన్ చేయు అభ్యర్థులకు సూచనలు. 1. అభ్యర్థితో పాటు వన్ ప్లస్ టు ప్రపోజల్ మాత్రమే నామినేషన్ కార్యాలయంలోకి అనుమతి. 2. ర్యాలీలు గుంపులు కాన్వాయ్ పూర్తిగా నిషేధం. 3. నామినేషన్ సెంటర్లో మొబైల్ ఫోన్స్ వీడియో రికార్డింగ్ నిషేధం. 4. 100 మీటర్ల లోపల పార్కింగ్ నిషేధం అభ్యర్థి ఒక్కరికి వాహనానికి మాత్రమే అనుమతి. 5. సౌండ్ బాక్స్, డీజేలు నామినేషన్ కేంద్రం వద్ద పూర్తిగా నిషేధం. ప్రచార వాహనాలు మైక్ సెట్ వాడాలంటే ముందస్తుగా స్థానిక MRO వారి అనుమతి తప్పనిసరి. 6. పార్టీ జెండాలు బ్యానర్లు మైక్ సెట్లుతీసుకోరావద్దు. 7. డబ్బు మద్యం గిఫ్టు కేంద్రానికి తీసుకోరాకూడదు. 8. అభ్యర్థులు & ఫాలోవర్లు శాంతియుతంగా ప్రవర్తించాలి ఉల్లంఘన పై చట్టపరమైన చర్యలు తీసుకోవడంజరుగుతుంది. 9. సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారం పత్యర్థులపై దుష్ప్రచారం ఉద్రిక్త దారి తీసే పోస్టులు పెట్టడం, ఫార్వర్డ్ చేయడం నిషేధం. ఐటీ యాక్టు ప్రకారం చర్యలు తీసుకోవడంజరుగుతుంది. 10. నామినేషన్ రోజు MCC మార్గదర్శకాలు, అదేవిధంగా బందోబస్తు నియమవళి అభ్యర్థులు అదేవిధంగా కార్యకర్తలు తప్పక పాటించాలి. 11. సైదాపూర్ పోలీస్ స్టేషన్ లో ఇప్పటివరకు 120 మంది కి పైగా MRO వారి ముందు హాజరు పరిచనం. గ్రామ పంచాయతీ ఎలక్షన్ నామినేషన్ లో ఎవరైనా ఎలక్షన్ కోడ్ ను ఉల్లంఘిస్తే ఉపేక్షించం.

# RDOకు వినతి పత్రం

- కేస్య తండా గ్రామపంచాయతీ ఓటర్ల జాబితాలో అక్రమంగా చేర్చిన 66 ఓట్లను తొలగించాలని దేవరకొండ RDO కి వినతి పత్రం ఇచ్చిన గిరిజన సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ పవర్

**జయభేరి, కొండమల్లేపల్లి :**



కొండమల్లేపల్లి కేశ్య తండా గ్రామపంచాయతీ ఇటీవల విడుదల చేసిన ఓటర్ల జాబితాలో నాంపల్లి మండలం రాజ్య తండ గ్రామపంచాయతీకి చెందిన 66 మంది ఓటర్లను అన్యాయంగా చేర్చిన విషయం వెలుగులోకి రావడంతో, స్థానికులలో ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం నాడు గిరిజన సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ పవర్ దేవరకొండ ఆర్.డి.ఓ ని, మల్లేపల్లి మండల రెవెన్యూ అధికారి రమణా రెడ్డి ని ప్రత్యక్షంగా కలుసుకుని, ఈ అక్రమ ఓట్లను వెంటనే తొలగించాలని అధికారికంగా ఫిర్యాదు సమర్పించారు. ఈ సందర్భంగా మోహన్ పవర్ మాట్లాడుతూ——మన ప్రాంత ప్రజాస్వామ్య హక్కులను కాపాడడం మన బాధ్యత. ఎక్కడి ప్రజలు అక్కడే ఓటు వేయాలి. గ్రామ అభివృద్ధికి సంబంధం లేని ఓటర్లను చేర్చడం ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసే చర్య, అని తెలిపారు. ఫిర్యాదును స్వీకరించిన అధికారులు సానుకూలంగా స్పందిస్తూ.. విషయాన్ని పూర్తిగా విచారించి, నియమ నిబంధనల ప్రకారం అక్రమంగా చేర్చిన ఓట్లను తప్పకుండా ఓటర్ల జాబితా నుండి తొలగిస్తాము,అని భరోసా ఇచ్చారు.

# వైభవంగా పీఎం శ్రీ పాఠశాలల ఇంట్రా మోరల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం

**జయభేరి, తుర్కపల్లి, డిసెంబర్ 01:**




తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని మోడల్ స్కూల్, కాలేజీలో జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశానుసారం పీఎం శ్రీ పాఠశాలల ఇంట్రా మోడల్ టోర్నమెంట్ను వైభవంగా ప్రారంభించినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అంబటి శోభారాణి తెలిపారు.

సోమవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 1 రెండవ తేదీల్లో ఇట్టి క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పాఠశాలల విద్యార్థులు అందరూ ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా వివిధ క్రీడల్లో పాల్గొన్నారు. విద్యార్థులు అందరూ ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా వివిధ క్రీడల్లో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల పీఎం శ్రీ ఇన్చార్జ్ మల్లం చంద్రమౌళి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పల్లె రమేష్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫ్లైఓవర్ పైనుంచి పడి వ్యక్తి దుర్మరణం

**జయభేరి, హైదరాబాద్ :**

ఫ్లైఓవర్ పై నుండి ఓ వ్యక్తి పడి దుర్మరణం పాలైన సంఘటన కాచిగూడ పిఎస్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రాత్రి సుమారు 1 గంటల సమయంలో కాచిగూడ నుంచి అంబర్పేట్ వైపుకు ఫ్లై ఓవర్ పై ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ గుర్తు తెలియని వ్యక్తి చే నెంబర్ చౌరస్తా సమీపంలోకి రాగానే డివైడర్ను ఢీ కొట్టి ఫ్లైఓవర్ పైనుంచి క్రింద పడ్డాడు. ఈ ఘటనలో అతని హెల్మెట్ పక్కకు పడడంతో తలకు తీవ్ర గాయాలయి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు






# రాష్ట్ర షూటింగ్ పోటీలలో మొదటి స్థానం

**జయభేరి, హైదరాబాద్:**

న్యూ మలక్‌పేట్, అక్బర్ బాగ్‌కు చెందిన మార్ఘు ఖాన్ XXV ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షూటింగ్ పోటీలలో మొదటి స్థానం సాధించి గర్వకారణంగా నిలిచాడు. ఎయిర్, స్మాల్ బోర్ & షాట్‌గన్ విభాగాలతో నిర్వహించిన ఈ ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన షూటర్లు పాల్గొన్నారు. అద్భుతమైన కేంద్రీకరణ, నైపుణ్యం, సరిగ్గా గురి సాధించడం చూపించిన మార్ఘు ఖాన్ తన కేటగిరీలో బంగారు పతకం గెలుచుకొని ప్రేక్షకులు, అధికారులను ఆకట్టుకున్నారు. పురస్కార కార్యక్రమంలో పాల్గొన్న ఉన్నతాధికారులు, ప్రముఖులు ఆయన విజయాన్ని అభినందిస్తూ, భవిష్యత్తులో జాతీయ స్థాయి షూటర్‌గా ఎదగాలనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విజయంపై మాట్లాడుతూ మార్ఘు ఖాన్ చెప్పారు. "ఈ పతకం ఆరంభం మాత్రమే. భవిష్యత్తులో రాష్ట్రానికే కాదు, దేశానికి కూడా ప్రాతినిధ్యం వహించడం నా లక్ష్యం" అని తెలిపారు. ఆయన సాధించిన ఈ విశిష్ట విజయం ఆయన ప్రాంతమైన న్యూ మలక్‌పేట్, అక్బర్ బాగ్‌కు గర్వకారణంగా మారింది. షూటింగ్ క్రీడల్లో ఆయన ఎదుగుతున్న నక్షత్రంగా నిలుస్తున్నారు.

# సమస్యలు పరిష్కరించాలని వినతి



**జయభేరి, యాదగిరిగుట్ట, డిసెంబర్ 01:**

యాదగిరిగుట్ట పట్టణంలోని వార్డుల్లో ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని బీజేపీ పార్టీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ డిమాండ్ చేశారు. సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలోని సమస్యలను పరిశీలించి, పరిష్కరించాలని యాదగిరిగుట్ట మున్సిపల్ కమిషనర్ లింగస్వామి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ బాలుర హాస్టల్ నుంచి వడాయిగూడెం వరకు సీసీ రోడ్డు వేయాలని,బాలుర హాస్టల్ దగ్గర ఉన్న వ్యర్థాలు వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అమృత్ స్కీమ్ లో భాగంగా తవ్విన సీసీ రోడ్లను వెంటనే పునర్నిర్మించాలని,అంగడి కింద నుంచి హాస్టల్ వరకు స్ట్రీట్ లైట్లు వేయాలని, పాతగుండ్లపల్లి,బీసీ కాలనీ, శ్రీరామ్ నగర్ వృద్ధులకు పెన్షన్ కేంద్రం ఇక్కడే ఏర్పాటు చేయాలని,పునాతన రామాలయం,శివాలయాన్ని పునరద్ధురించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిజేపి నేతలు రచ్చ శ్రీనివాస్, ఆకుల చంద్రమౌళి, మందోజు నరేష్, ఆవుల సత్యనారాయణ, దొమ్మాట ప్రభాకర్, ఆలేటి కర్ణ, శ్యామ్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక కేంద్రంగా మారుస్తాం

- ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**జయభేరి, యాదగిరిగుట్ట, డిసెంబర్ 01:**

యాదగిరిగుట్ట మున్సిపల్ కేంద్రంలోని నల్ల చెరువును పర్యాటక కేంద్రంగా మారుస్తానని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. సోమవారం నల్లచెరువు సుందరీకరణ పనులకు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ స్థానికులు మార్నింగ్ వాకింగ్ చేసే విధంగా ఓ ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అమృత్ పథకం కింద రూ.కోటి 50 లక్షలతో సుందరీకరణ పనులు చేపట్టినట్లు, చెరువులోకి డ్రైనేజీ రాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. యాదగిరిగుట్ట పట్టణ ప్రజలకు ట్యాంక్ బండ్ లాగా చేస్తామని, నల్ల చెరువు ద్వారా యాదగిరిగుట్ట పట్టణానికి మంచినీటిని అందిస్తామని తెలిపారు. ఆయన వెంట యాదగిరిగుట్ట మున్సిపల్ కమిషనర్ లింగస్వామి, కాంగ్రెస్ నేతలు బీర్ల శంకర్, గుండ్లపల్లి భరత్ గౌడ్, ముఖ్యర్ల మల్లేష్ యాదవ్, బందారపు భిక్షపతి ,ఎరుకల హేమేందర్,గౌళికార్ రాజేష్, గుండు నర్సింహ్మ,పెలిమెల్లి శ్రీధర్,బిట్లు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం పైన జూబ్లీ హిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

**జయభేరి, హైదరాబాద్:**

మేడారం జాతరపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ,అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సీఎం ఓ ముఖ్య కార్యదర్శి శ్రీనివాస రాజు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. మేడారం లో నిర్మాణ పనులపైన అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.. సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గద్దెల దగ్గరలో ఉన్న చెట్లను తొలగించవద్దు. నాణ్యతలో ఏమాత్రం రాజీ పడొద్దు. నిర్మాణంలో చిన్న విమర్శలు తావు ఇవ్వొద్దు. గద్దెల సమీపం లో వరద నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. గద్దెల దగ్గర నాలుగు వైపులా ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేయాలి. గ్రాండ్ లుక్ వచ్చేలా లైటింగ్ ఏర్పాటు చేయాలి. గుడి చుట్టు పచ్చదనం అభివృద్ధి చేయాలని సూచించారు.

# అయ్యప్ప స్వాములు ఆధ్వర్యంలో సాముహిక గిరి ప్రదక్షిణ

✍ జయభేరి, యాదగిరిగుట్ట :

భక్తుల ఇలవేల్పు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయ గిరిప్రదక్షిణను అయ్యప్ప స్వాములు శరణు.. శరణు.. నారసింహా, స్వామియే శరణమయ్యప్పా అంటూ నిర్వహించారు. సోమవారం తెల్లవారుజామున 5 గంటలకు యాదగిరిగుట్ట అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో కొండ కింద గల పాదాల దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అయ్యప్ప స్వామిని ఊరేగిస్తూ గిరిప్రదక్షిణ నిర్వహించారు. అయ్యప్ప స్వాముల శరణుఘోషతో యాదాద్రి పరిసర ప్రాంతాలు నారసింహుడి నామస్మరణతో మారుమ్రోగాయి. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చిన అయ్యప్ప స్వాములు గిరిప్రదక్షిణలో పాల్గొని సందడి చేశారు. గిరిప్రదక్షిణ అనంతరం అయ్యప్ప స్వాములందరూ కాలినడకన కొండపైకి చేరుకొని శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు.

భారీగా తరలివచ్చిన అయ్యప్ప స్వాములకు నేరుగా గర్భాలయ దర్శనాన్ని ఆలయ అధికారులు కల్పించారు. అయ్యప్ప స్వాములకు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని ఉచితంగా అందజేశారు.





**గిరిప్రదక్షిణలో పాల్గొనడం సంతోషంగా ఉంది : ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య**

అయ్యప్ప స్వాములతో కలిసి శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి గిరిప్రదక్షిణలో పాల్గొనడం సంతోషంగా ఉందని ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య తెలిపారు. సోమవారం తెల్లవారుజామున అయ్యప్పస్వాములతో కలిసి ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. అయ్యప్పలతో కలిసి కొండపైకి కాలినడకన వెళ్లి స్వామి, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండోసారి కూడా అయ్యప్ప స్వాముల గిరిప్రదక్షిణ నిర్వహించడం సంతోషంగా ఉందని,శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి కృప ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

గిరిప్రదక్షిణలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నర్సింహ్మమూర్తి, ఆలయ ఈవో వెంకట్రావు, బ్రహ్మశ్రీ వెంకటేశ్వర శర్మ గురుస్వామి, బాసర పీఠాధిపతి, గో పాదయాత్ర నిర్వాహకులు బాలకృష్ణ గురుస్వామి, అనిల్ గురుస్వామి,పెండెం శ్రీనివాస్ తో పాటు అయ్యప్పస్వాములు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## చాడ భాస్కర్ రెడ్డిని సన్మానించిన ప్రభుత్వ విప్

✍ జయభేరి, తుర్కపల్లి, డిసెంబర్ 01:

తుర్కపల్లి మండలం కోనాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన చాడ భాస్కర్ రెడ్డిని సోమవారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నివాసంలో ఆయనను, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు నీల నరసింహులు, ఉపసర్పంచ్ గా ఎన్నికైన నీల కర్ణాకర్, వార్డు సభ్యులు పసుపుల కనకయ్య, అక్కెనపల్లి శ్రీలత బంగారు రెడ్డి, నీల మమతా దుర్గయ్య, కనకయ్య నీల నరసింహులు, పసుపుల కనకయ్య, గ్రామ మదర్ డైరీ పాల సొసైటీ చైర్మన్ పసుపుల కనకయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పసుపుల నర్సింలు పాల్గొన్నారు.

## తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ డే అవగాహన ర్యాలీ




✍ జయభేరి, దేవరకొండ :

దేవరకొండ తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల లో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంలో భాగంగా వ్యాసరచన, నాటకీకరణ, ఉపన్యాసం పోటీలు, ఎయిడ్స్ అవగాహన ర్యాలీ కళాశాల నుండి ప్రారంభమై గొల్లగూడెం వరకు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. హరిప్రియ తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్, NCC, NSS Unit I & II మరియు లైఫ్ సైన్స్ డిపార్ట్మెంట్ విద్యార్థినీలు, POs, ICT, లైఫ్ సైన్స్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం కార్యక్రమం




✍ జయభేరి, దేవరకొండ :

దేవరకొండ మునగల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) దేవరకొండ లో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1& 2 ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా ఎయిడ్స్ నివారణలో భాగం పంచుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ వి మకట్లాల్, డాక్టర్ ఎ. ప్రభాకర్, డాక్టర్ కె.రేణుక తదితర అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తీదేడు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బిజేపి, టిడిపి పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి



✍ జయభేరి, చింతపల్లి :

చింతపల్లి మండలం వెంకటంపేట (తీదేడు) గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా బిజేపి పార్టీ ,టిడిపి పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గా ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి ని ఏకగ్రీవంగా బలపరచడం జరిగింది. కావున తీదేడు గ్రామ ప్రజలందరూ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి కి అత్యధిక ఓట్ల వేసి భారీ మేజారిటితో గెలిపించగలరని బి ఆర్ ఎస్ పార్టీఅభ్యర్థి ములుపాల శేఖర్ రెడ్డి వెంకట పేట గ్రామస్తుల ను కోరినారు.

## అత్తాపూర్ లో కూల్చివేతలు

✍ జయభేరి, రంగారెడ్డి:

అత్తాపూర్ అంబీయన్స్ ఫోర్ట్ లో అనుమతులు లేని నిర్మాణాలపై జిహెచ్ఎంసి అధికారులుకొరడా జులిపించారు. అదనపుఅంతస్తులు,సెట్ బ్యాక్ పటించకుండ అనుమతులులేనినిర్మాణాలను భారీ పోలీస్ బందోబస్తు మధ్య జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేస్తున్నారు.. సర్కిల్ పరిధిలో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే కఠినంగావ్యవహరించి,అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని రాజేంద్రనగర్ డిప్యూటీకమిషనర్ సురేందర్ రెడ్డి హెచ్చరించారు





## 1000 మంది మహిళలచే అమ్మవారికి హారతి

✍ జయభేరి, హైదరాబాద్ :

హైదరాబాదులోని సాగర్ రింగ్ రోడ్డు కే కే గార్డెన్స్ లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆల్ ఆర్ట్స్ డెవలప్మెంట్ సొసైటీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆల్ ఆర్ట్స్ సొసైటీ , శ్రీ లలిత వాసవి శ్రీ శక్తి సమూహం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ నరహరి మణికంఠ గురూజీ రచించి ఆలపించిన గానం ఆడియో లాంచ్ అంగరంగ వైభవంగా నిర్వహించినారు. 1000 మంది వాసవి మహిళలచే హారతి ప్రోగ్రాంలో వాసవి శ్రీ శక్తి అవార్డుని అందుకున్న దేవరకొండ వాసవి మహిళలు వామ్ అధ్యక్షురాలు చీదళ్ళ శ్రీదేవి, కార్యదర్శి పందిరి జ్యోతి, కోశాధికారి సముద్రాల రేణుక, శ్రీ మణికంఠ గురుజి చే అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వామ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అత్తాపూర్ లో కూల్చివేతలు

✍ జయభేరి, రంగారెడ్డి:

అత్తాపూర్ అంబీయన్స్ ఫోర్ట్ లో అనుమతులు లేని నిర్మాణాలపై జిహెచ్ఎంసి అధికారులుకొరడా జులిపించారు. అదనపుఅంతస్తులు,సెట్ బ్యాక్ పటించకుండ అనుమతులులేనినిర్మాణాలను భారీ పోలీస్ బందోబస్తు మధ్య జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేస్తున్నారు.. సర్కిల్ పరిధిలో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే కఠినంగావ్యవహరించి,అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని రాజేంద్రనగర్ డిప్యూటీకమిషనర్ సురేందర్ రెడ్డి హెచ్చరించారు

## బంజారాహిల్స్ లో చీరల షాప్ నిర్వాకం

✍ జయభేరి, హైదరాబాద్ :

బంజారాహిల్స్ లోని ఫ్రాంటియర్ రాస్ షాపులో మహిళలకు చేదు అనుభవం ఎదురయింది. ఇద్దరు మహిళలు అక్కడికి శారీ కొనేందుకు వెళ్ళారు. అక్కడి సిబ్బంది మహిళలలో అసభ్యంగా ప్రవర్తించారుఏ. స్వామి అనే సేల్స్ మ్యాన్ చీరను మహిళ పై వుంచే క్రమంలో అదేపనిగా మహిళలు బాడీ పార్స్ తాకాడు. రెండు రోజుల్లో ఇద్దరు మహిళల పై అదే రీతిలో స్వామి ప్రవర్తించినట్లు సమాచారం. ఇద్దరు మహిళలు స్టాఫ్ మేనేజర్ కు ఫిర్యాదు చేసారు. సదరు దృశ్యాలు సీసీ కెమెరాల్లోనూ రికార్డ్ అయ్యాయి. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసారు. పోలీసుల వచ్చే లోపు సిబ్బంది ఫుటేజ్ డిలీట్ చేశారని మహిళల ఆరోపణ.

## సర్పంచ్ కుర్చీ దక్కేది ఎవరికి..?



- నలు దిక్కుల నుండి నాగులపల్లిలో నలుగురు సర్పంచ్ అభ్యర్థిలు పోటీ...!
- ప్రజలు ఎవరికీ అధికారం కట్టబెడతారో..!
- ఇద్దరు పార్టీల అండతో..
- మరో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో.
- వారం రోజుల తర్వాత ఎవరేమిటో కొలిక్కి వచ్చే అవకాశం

✍ జయభేరి, షాద్ నగర్, డిసెంబర్ 01 :

పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నాగులపల్లి గ్రామంలో ఈసారి హోరాహోరీగా పోటాపోటీగా సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే... అయితే ఇందులో ఇద్దరు అభ్యర్థులు పార్టీల నుండి గడిగల రజిత పాండు గౌడ్ అధికార కాంగ్రెస్ పార్టీ, నాల్లపురం రాధిక అశోక్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ, ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు నాల్లపురం అరుంధతి వెంకట్ రెడ్డి, గడిగల భారతమ్మ భాస్కర్ గౌడ్ లు పోటీ పడుతున్నారు. వీరిలో అందరూ ప్రజలకు ఆత్మీయులుగా ఉన్నవారే.. గడిగల రజిత పాండు గౌడ్ ల నేపథ్యంలో పాండు గౌడ్ ఇదివరకు వార్డ్ మెంబర్ గా కాంగ్రెస్ సీనియర్ నాయకుడిగా కాంగ్రెస్ అండతో ప్రజల్లో ఉన్నారు. నాల్లపురం రాధిక అశోక్ రెడ్డి నేపథ్యంలో... అశోక్ రెడ్డి వార్డు మెంబర్ గాను బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గాను పాత్ర పోషిస్తున్నారు. గడిగల భారతమ్మ భాస్కర్ గౌడ్ నేపథ్యంలో... దశాబ్దాలు అనుభవం ఉన్న రాజకీయ నాయకులుగా గ్రామ పెద్దల హోదాలో ప్రజలలో ఉన్నారు. నాల్లపూరం అరుంధతి వెంకట్ రెడ్డి నేపథ్యం.... అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలుగా మహిళా సంఘం అధ్యక్షురాలుగా మహిళల ఆదరణతో వివిధ ప్రచారాలతో మహిళలకు సన్నిహితంగా ఉన్నారు. ఏది ఏమైనా స్నేహ సంబంధాలు వివిధ అనుబంధాలు ఎలక్షన్లో తారుమారు అయ్యే అవకాశాలు ఎన్నో ఉన్నాయి. ప్రజలు ఎప్పుడు ఎలా స్పందిస్తారో అప్పుడు ఎలా మారుతారో అభ్యర్థులకు కొంత టెన్షన్ టెన్షన్ గానే ఉందని చెప్పవచ్చు. వారం రోజులు అయితే కానీ ప్రజలు ఎవరికి మద్దతు ఇస్తున్నారో కొంత పులికి వచ్చే అవకాశం ఉంటుందని అభ్యర్థులు భావిస్తున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపు ఖాయం

- గత పదేళ్ళలో కేసీఆర్ చేసిన అభివృధి సంక్షేమ పథకాలే మన అభ్యర్థులను గెలిపిస్తాయి
- రెండేళ్ల నుండి కాంగ్రెస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు
- కాంగ్రెస్ చేసిన మోసాలు, బిఆర్ఎస్ పార్టీ చేసిన సంక్షేమాన్ని గుర్తు చేస్తూ ప్రజల వద్దకు వెళ్లాలి
- కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోయామని ప్రజలు స్పష్టమైన అవగాహనతో ఉన్నారు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని సర్వేలలో బిఆర్ఎస్ పార్టీదే హవా
- కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే ధైర్యం లేక ఇన్ని రోజులు కాలయాపన చేసింది
- అతి తక్కువ సమయంలో ఎక్కువ వ్యతిరేకత మూటగట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



✍ జయభేరి, కొండమల్లెపల్లి :

కొండమల్లేపల్లి మాజీ ఎంపీటీసీ చెనగొని శివ గౌడ్ పాటు పలువురు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. బీఆర్ఎస్ లో చేరిన నాయకులకు గులాబీ కండువాలను కప్పి మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ తమ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్ళలో కేసీఆర్ చేసిన అభివృధి సంక్షేమ పథకాలే మన అభ్యర్థులను గెలిపిస్తాయి అని ఆయన అన్నారు. గ్రామాల్లో బిఆర్ఎస్ సానుభూతిపరులను, కేసీఆర్ అభిమానులను ఏకం చెయ్యాలి అని కోరారు. రెండేళ్ల నుండి కాంగ్రెస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు అని ఆయన తెలిపారు. కాంగ్రెస్ చేసిన మోసాలు, బిఆర్ఎస్ పార్టీ చేసిన సంక్షేమాన్ని గుర్తు చేస్తూ ప్రజల వద్దకు వెళ్లాలి అని ఆయన తెలిపారు. కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోయామని ప్రజలు స్పష్టమైన అవగాహనతో ఉన్నారు అని ఆయన తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని సర్వేలలో బిఆర్ఎస్ పార్టీదే హవా అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే ధైర్యం లేక ఇన్ని రోజులు కాలయాపన చేసింది అని ఆయన గుర్తు చేశారు. అతి తక్కువ సమయంలో ఎక్కువ వ్యతిరేకత మూటగట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆయన తెలిపారు. గెలుపు గుర్రాలకే ప్రాధాన్యత ఇస్తూ పార్టీ విజయానికి దోహదపడాలి అని ఆయన అన్నారు.




## స్పెయిన్‌కే అందాలద్దిన
# ఓ పూల బుట్టా..

యాక్షన్ చిత్రాలకు కొంచెం బ్రేక్‌నిచ్చి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' చిత్రంతో ప్రేక్షకుల ముందుకురాబోతున్నారు హీరో రవితేజ. కిషోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఎస్‌ఎల్‌వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. అషికా రంగనాథ్, డింపుల్ హయాతి కథానాయికలుగా నటిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదలకానుంది. ఈ నేపథ్యంలో మ్యూజికల్ ప్రమోషన్స్ మొదలుపెట్టారు. 'బెల్లా బెల్లా..' అంటూ సాగే తొలి గీతాన్ని సోమవారం విడుదల చేశారు. భీమ్స్ సిసిరోలియో స్వరపరచిన ఈ పాటను సురేష్ గంగుల రచించారు. 'స్పెయిన్‌కే అందాలనిట్ట అద్దిన ఓ పూల బుట్టా.. వీధుల్లో పోతుంటే అట్టా వార్తల్లో రాయాలి చిట్టా' అంటూ హుషారైన బీట్‌తో సాగిందీ గీతం. ఈ పాటలో శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ ఆకట్టుకునేలా ఉంది. రవితేజఅషికా రంగనాథ్ మధ్య కెమిస్ట్రీ కట్టిపడేసింది. ఈ చిత్రానికి ప్రొడక్షన్ డిజైన్: ఏఎస్ ప్రకాష్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, రచనదర్శకత్వం: కిషోర్ తిరుమల.

# గన్స్ అండ్ రోజెస్



నాని ప్రస్తుతం 'ది ప్యారడైజ్' షూటింగ్‌లో బిజీగా ఉన్న విషయం విదితమే. ఈ సినిమా తర్వాత ఆయన సుజిత్ దర్శకత్వంలో సినిమా చేస్తారు. 'ది ప్యారడైజ్' 2026 మార్చిలో విడుదల కానుంది. ఆ వెంటనే సుజిత్ సినిమా షూటింగ్‌ను మొదలుపెట్టేస్తారట నాని. ఇదిలా వుంటే.. ఈ సినిమాకు 'గన్స్ అండ్ రోజెస్' అనే టైటిల్‌ను దాదాపుగా ఖరారు చేసినట్టు తెలుస్తున్నది.సుజిత్ దర్శకత్వంలో పవన్‌కల్యాన్ హీరోగా ఇటీవల విడుదలైన 'ఓజీ' సినిమాలో 'గన్స్ అండ్ రోజెస్' అంటూ సాగే పాట ఎంత హిట్ అయ్యిందో తెలిసిందే. ఆ ప్రేరణతోనే కాక, కథ పరంగానూ ఈ సినిమాకు ఆ టైటిల్ సరిగ్గా ఉంటుందని సుజిత్ భావిస్తున్నారట. ఇందులో సుజిత్ మార్క్ స్టైలిష్ హీరోగా నాని కనిపిస్తారని తెలుస్తున్నది. నిహారిక ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రంలో కథానాయిక ఎవరు అనే విషయంపై ఇంకా క్లారిటీ లేదు.



# దెబ్బకు కనిపించకుండా పోయింది..

పవన్ కళ్యాణ్ జల్సా తో పేరు తెచ్చుకుంది ఆ భామ. ఆమె ఎవరో కాదు పార్వతీ మెల్టన్. పార్వతీ మెల్టన్ ఇప్పుడు ఎలా ఉంది.?ఏం చేస్తుంది.? అని నెటిజన్స్ గూగుల్ లో తెగ గాలించేస్తున్నారు. ఇంతకూ ఈ బ్యూటీ ఎలా ఉందో తెలుసా.? 2005లో వచ్చిన వెన్నెల అనే సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది ఏ ముద్దుగుమ్మ. గేమ్, అల్లరే అల్లరి,మధుమాసం సినిమాలు చేసింది. కానీ ఈ సినిమాలు ఏవి పెద్దగా ఆకట్టుకోలేకపోయాయి. ఆతర్వాత జల్సా సినిమాతో హిట్ అందుకుంది. ఈ సినిమా తర్వాత మహేష్ బాబు హీరోగా నటించిన దూకుడు సినిమాలో స్పెషల్ సాంగ్ లో మెరిసింది. 2012లో వచ్చిన యమహో యమహ సినిమా తర్వాత ఈ అమ్మడు కనిపించలేదు. కాగా సినిమాలకు దూరంగా ఉంటున్న పార్వతి.. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. కానీ ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు చాలా మారి పోయింది. గుర్తుపట్టలేనంతగా చేంజ్ అయ్యింది. పార్వతి లేటెస్ట్ ఫోటోలు చూసి అభిమానులు షాక్ అవుతున్నారు. చాలా మంది ఈ చిన్నది పార్వతీ మెల్టన్ అంటే నమ్మలేకపోతున్నారు. తాజాగా బేబీ బంప్ తో కనిపించి షాక్ ఇచ్చింది.



# అందాలచిన్నది టాలీవుడ్ ముద్దుగుమ్మ..

అందాలచిన్నది టాలీవుడ్ ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ బ్యూటీ సొంతం. ఈ బ్యూటీ చేసిన ప్రతి సినిమా సూపర్ హిట్ అవ్వడంతో ఈ ముద్దుగుమ్మకు అవకాశాలు కూడా క్యూ కట్టాయి. దీంతో ఉన్నది ఒక్కటే జిందగీ, కార్తికేయ2, 18 పేజీస్, టిల్లు స్క్వేర్, పరదా, ఇలా చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. ముఖ్యంగా చాలా రోజుల వరకు అంతగా గ్లామర్ పాత్రలు చేయని ఈ బ్యూటీ టిల్లు స్క్వేర్ మూవీతో గ్లామర్ గేట్స్ ఓపెన్ చేసింది. తన హాట్ లుక్స్‌తో వావ్ అనిపించింది. ఈమూవీలో ఈ అమ్మడు, లిల్లీ పాత్రలో నటించి, తన గ్లామర్‌తో ప్రతి ఒక్కరినీ కట్టిపడేసింది. ఇక ఈ మూవీ తర్వాత కూడా ఈ బ్యూటీ వరసగా సినిమాలు చేసి మంచి సక్సెస్ అందుకుంది. ముఖ్యంగా చాలా రోజుల వరకు అంతగా గ్లామర్ పాత్రలు చేయని ఈ బ్యూటీ టిల్లు స్క్వేర్ మూవీతో గ్లామర్ గేట్స్ ఓపెన్ చేసింది. తన హాట్ లుక్స్‌తో వావ్ అనిపించింది. ఈమూవీలో ఈ అమ్మడు, లిల్లీ పాత్రలో నటించి, తన గ్లామర్‌తో ప్రతి ఒక్కరినీ కట్టిపడేసింది. ఇక ఈ మూవీ తర్వాత కూడా ఈ బ్యూటీ వరసగా సినిమాలు చేసి మంచి సక్సెస్ అందుకుంది. తాజాగా పర్పుల్ కలర్ డ్రెస్‌లో స్టైలిష్ లుక్‌లో కనిపించి, ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. దీనికి సంబంధించిన ఫొటోస్ ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

# పవన్ కల్యాణ్ స్టైలిష్ డ్యాన్స్..
## ఉస్తాద్ భగత్ సింగ్ మేకర్స్ శాంపిల్ వీడియో అదిరిందంతే..!



టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రాల్లో ఒకటి ఉస్తాద్ భగత్ సింగ్ గబ్బర్ సింగ్ తర్వాత హరీష్ శంకర్ మరోసారి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు.
శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుండగా.. రాశీఖన్నా కీలక పాత్రలో నటిస్తోంది. మీరు ఇష్టపడే ఎనర్జీ. మీరు ఎంజాయ్ చేసే డ్యాన్స్.. మీరు సెలబ్రేట్ చేసుకునే వైఖరి.. మీరు ఆరాధించే వ్యక్తి.. ఇవన్నీ కలగలిపి ఒక్క పాటలోనే.. ఉస్తాద్ భగత్ సింగ్ ఫస్ట్ సింగిల్ అనౌన్స్‌మెంట్ త్వరలోనే.. డిసెంబర్ నెల వేడుక చేసుకునేందుకు రెడీగా ఉండండి.. అంటూ సాంగ్ షూట్ లొకేషన్‌లో పవన్ కల్యాణ్ స్టైలిష్ సూట్‌లో డ్యాన్స్ ప్రాక్టీస్ చేస్తున్న వీడియోను షేర్ చేశారు మేకర్స్.
డ్యాన్స్ విషయంలో మళ్లీ పాత పవన్ కల్యాణ్‌ను చూడబోతున్నట్టు విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి. నిర్మాత రవిశంకర్ ఉస్తాద్ భగత్ సింగ్‌ను 2026 ఏప్రిల్‌లో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నామని ప్రకటించాడని తెలిసిందే.

**ఈ సారి పర్ ఫార్మన్స్ బద్దలైపోద్ది..**

ఇప్పటికే లాంచ్ చేసిన ఉస్తాద్ భగత్ సింగ్ ఫస్ట్ గ్లింప్స్‌లో భగత్..భగత్ సింగ్ మహంకాళి పోలీస్‌స్టేషన్, పత్తర్ గంజ్, ఓల్డ్ సిటీ. ఈ సారి పర్ ఫార్మన్స్ బద్దలైపోద్ది.. అంటూ ఉస్తాద్ భగత్ సింగ్‌లో తనదైన మ్యానరిజంతో సాగుతున్న పవన్ కల్యాణ్ డైలాగ్స్ సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. బ్లాక్ బస్టర్ గబ్బర్ సింగ్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో ఉస్తాద్ భగత్ సింగ్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**